క్లుప్తంగా

ఎక్సైజ్ సీఐకి అభినందన



సీఐకి రివార్డు అందిస్తున్న కమలాసన్ రెడ్డి

జగిత్యాల క్రైం: జగిత్యాల ఎక్సైజ్ సీఐగా పనిచేస్తున్న సర్వేశ్వర్‌ను సోమవారం రాష్ట్ర ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్ రెడ్డి రివార్డు అందజేసి అభినందించారు. 2024లో ఖమ్మంలో ఎండు గంజాయిని పట్టుకుని, నిందితులకు శిక్షపడే విధంగా కృషి చేసినందుకు రూ. 15 వేల క్యాష్ రివార్డును అందించి అభినందించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ డీసీ డేవిడ్ రవికాంత్, జగిత్యాల ఎక్సైజ్ సూపరింటెండెంట్ సత్యనారాయణ, ఖమ్మం డీసీ జనార్దన్‌రెడ్డి, ఏసీ గణేశ్ తదితరులు పాల్గొన్నారు.

‘ఉపాధి’ పనులను 31లోపు పూర్తి చేయాలి



కూలీల హాజరును పరిశీలిస్తున్న డీఆర్‌డీవో

సారంగాపూర్: జాతీయ గ్రామీణ ఉపాధిహామీలో చేపట్టిన పనులను మార్చి 31లోపు పూర్తి చేయాలని డీఆర్‌డీవో రఘువరన్ అన్నారు.మండలంలోని లక్ష్మీదేవిపల్లిలో అడవుల్లో తవ్వుతున్న కందకాలను పరిశీలించి కూలీల హాజరుపై రోల్ కాల్ నిర్వహించారు. లక్ష్మీదేవిపల్లిలో నిర్మాణంలో ఉన్న గొర్రెల షెడ్, పెంబట్ల, రంగపేట గ్రామాల్లో పౌల్ట్రీషెడ్ల , నాగునూర్‌లో డ్రాగన్‌ఫ్రూట్ పంటను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఏపీవో శ్రీలత, టెక్నికల్ అసిస్టెంట్ శివ, ఫీల్డ్‌అసిస్టెంట్లు మల్లేష్, రవి, కొలపాక రాజు, శంకర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి



మాట్లాడుతున్న డీఎస్పీ రాములు

మెట్‌పల్లి: సైబర్ నేరాల పట్ల ప్రతీ ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని డీఎస్పీ రాములు సూచించారు. పట్టణంలోని జ్ఞానోదయ డిగ్రీ కళాశాలలో సోమవారం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ సైబర్ నేరాలతో మోసాలకు గురయ్యే అవకాశముంటుందన్నారు. అపరిచితులు పంపే మెసేజ్‌లకు రిప్లయ్ ఇవ్వొద్దని..బ్యాంకు లావాదేవీలు, ఓటీపీ, పిన్ వంటి వివరాలు అడిగితే చెప్పవద్దన్నారు. సైబర్ మోసాలకు గురైతే వెంటనే 1930 టోల్ ఫ్రీ నెంబర్‌కు ఫోన్ చేయాలన్నారు. కార్యక్రమంలో సీఐ నిరంజన్‌రెడ్డి, ఇల్లెందుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు దోహదం



సీసీ కెమెరాల పనితీరును పరిశీలిస్తున్న సీఐ

మెట్‌పల్లిరూరల్: నేరాల నియంత్రణకు సీసీ కెమెరాలు ఎంతగానో దోహదపడుతాయని మెట్‌పల్లి సీఐ నిరంజన్‌రెడ్డి అన్నారు. జిల్లా సరిహద్దు శివారులోని మెట్‌పల్లి మండలం గండి హనుమాన్ ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేసిన సీసీకెమెరాల పనితీరును సోమవారం పరిశీలించి, ఆలయ సిబ్బందికి పలు సూచనలిచ్చారు. ఆలయ నిర్వాహకుల సహకారంతో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయించినట్లు సీఐ తెలిపారు. కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రమ్, చైర్మన్ రామానుజంరెడ్డి, ఎస్సై అనిల్,తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్ విద్యార్థులకు ‘సృజన టెక్ ఫెస్ట్’

కోరుట్ల: పట్టణంలోని పాలిటెక్నిక్ కళాశాలలో మంగళవారం ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని పాలిటెక్నిక్ విద్యార్థులకు సృజన టెక్ ఫెస్ట్ నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ కే. పోచయ్య సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టెక్ ఫెస్ట్‌ల వల్ల విద్యార్థుల్లోని సృజనాత్మకతను , సాంకేతిక నైపుణ్యాలను వెలికి తీయటానికి రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ సృజన టెక్ ఫెస్ట్ నిర్వహిస్తోదన్నారు. పాలిటెక్నిక్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ కోరారు.

శ్రీ లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో గరుడ హోమం



హోమంలో పాల్గొన్న భక్తులు

రాయికల్: మండలంలోని భూపతిపూర్‌లో లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా సోమవారం అర్చకులు వెంకటకృష్ణ,రమణ ఆధ్వర్యంలో ఆరాధన సేవ, యాగశాల ప్రవేశం, గరుడ హోమం వంటి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

శ్రీమహాలక్ష్మీ ఆలయంలో ప్రత్యేక పూజలు

మల్యాల: మండలంలోని నూకపల్లిలో నూతనంగా నిర్మించిన శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి ఆలయంలో మూడు రోజుల పాటు విగ్రహ ప్రతిష్ఠాపన ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. సోమవారం ప్రత్యేక పూజలు చేసి, భక్తులకు అన్నదానం చేశారు. ఎంపీడీవో స్వాతి, ఎంపీవో ప్రవీణ్,అధికారులు సొసైటీ చైర్మన్ మధుసూదన్‌రావు అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయకమిటీ అధ్యక్షుడు వోలపు గంగాధర్-జయ, శ్రీనివాస్‌గౌడ్ పాల్గొన్నారు.

హనుమాన్ దీక్షలు ప్రారంభం

మెట్‌పల్లిరూరల్/మల్లాపూర్: హనుమాన్ భక్తులు సోమవారం భక్తిశ్రద్ధలతో దీక్షలను స్వీకరించారు. మెట్‌పల్లి మండలం బండలింగాపూర్ గండి హనుమాన్ ఆలయంలో 438 మంది,మల్లాపూర్ మండలం వాల్గొండలో 106 మంది భక్తులు మండల దీక్ష స్వీకరించారు. కార్యక్రమంలో ఆలయ ఈవో విక్రమ్,అర్చకులు బల్యాపెల్లి శశికాంత్ శర్మ హనుమాన్ దీక్షాపీఠం కార్యదర్శి బడె లక్ష్మణ్,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శివపార్వతుల కల్యాణం

కోరుట్ల రూరల్: మండలంలోని కల్లూర్ శివాలయంలో సోమవారం శివపార్వతుల కల్యాణం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు, అర్చనలు, అభిషేకాలు, హోమం నిర్వహించారు. భక్తులకు అన్నదానం చేశారు. అయిలాపూర్‌కు చెందిన బొల్లెపల్లి రాజలింగం గౌడ్ ఆలయ అభివృద్ధి కోసం రూ. 75 వేల విరాళాన్ని అందించారు. కార్యక్రమంలో ఆలయ అధ్యక్షుడు దొంతుల దేవేందర్, మాజీ సర్పంచ్ వనతడుపుల అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.

జిజ్ఞాస పోటీల్లో విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ రామకృష్ణ

జగిత్యాల: విద్యాశాఖ నిర్వహిస్తున్న జిజ్ఞాస పోటీల్లో ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచారు. కళాశాల నుంచి వరప్రసాద్ పర్యవేక్షణలో హిందీ విభాగం విద్యార్థులు చేసిన మమత కాలియా రచించిన సేవాకథలో వృద్ధ విమర్శ, వాసవి పర్యవేక్షణలో రసాయనశాస్త్రం విద్యార్థులు చేసిన చికున్‌గున్యా వ్యాధి నివారణలో అల్లోపతి, హోమియోపతి వైద్యం అవకాశాలు, మల్లికార్జున్ ఆధ్వర్యంలో విద్యార్థులు చేసిన జిల్లా ఖిల్లాలు అనే అంశాలపై మూడు ప్రాజెక్టులు ఎంపికయ్యాయి. మొత్తంగా 16 మంది విద్యార్థులు రాష్ట్ర స్థాయి జిజ్ఞాస పోటీలకు ఎంపికయ్యారు. వీరు ఈనెల 4, 5తేదీల్లో హైదరాబాద్ నాంపల్లిలోని ఇందిరాప్రియదర్శిని కళాశాలలో జరిగే పోటీల్లో పాల్గొననున్నారు. ఎంపికైన విద్యార్థులను ప్రిన్సిపల్ రామకృష్ణ, ప్రమోద్‌కుమార్ అభినందించారు.

నృసింహస్వామి కల్యాణ స్థలంపై పునరాలోచించండి



వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

ధర్మపురి: ధర్మపురి శ్రీలక్ష్మినృసింహస్వామి వారి కల్యాణం నిర్వహించే స్థలంపై ఆలయ అధికారులు పునరాలోచన చేయాలని బీజేపీ నాయకులు వినతిపత్రం సమర్పించారు. ఆలయంలో ఈనెల 10 నుంచి నిర్వహించనున్న స్వామివారి బ్రహ్మోత్సవాల్లో ముఖ్య ఘట్టం స్వామివారి కల్యాణం. ఈ కల్యాణాన్ని స్థానిక బ్రాహ్మణ సంఘం సమీపంలో చెత్తాచెదారం, అపరిశుభ్ర ప్రదేశంలో నిర్వహించడానికి ఏర్పాట్లు చేస్తున్నారని పేర్కొన్నారు. పవిత్రమైన స్వామివారి కల్యాణ వేడుకలను ఆ స్థలంలో నిర్వహించొద్దని, సదరు స్థలాన్ని డంపింగ్‌యార్డుకు ఉపయోగించారని, అక్కడి వాతావరణం అంతా అపరిశుభ్రంగా ఉందని, దీనిపై ఆలయ అధికారులు పునరాలోచన చేయాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు గాజు భాస్కర్, బండారి లక్ష్మణ్, ఆకుల శ్రీనివాస్, వెలుగందుల ప్రణీత్, కాశెట్టి మహేశ్ ఉన్నారు.

పరీక్షల్లో ప్రతిభ కనబరచాలి



విద్యార్థులతో డీఈవో రాము

సారంగాపూర్: పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు అత్యంత ప్రతిభ కనబరిచాలని డీఈవో రాము అన్నారు. సోమవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు తొమ్మిదో తరగతి విద్యార్థులు వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూనియర్లు ఆశిస్తున్నట్లు ఉత్తమ ర్యాంకులతో ఉత్తీర్ణత సాధించాలన్నారు. అనంతరం బీర్‌పూర్ పరీక్షకేంద్రాన్ని తనిఖీ చేశారు. వసతులు కల్పించాలని ఆదేశించారు. ఆయన వెంట ఎంఈవోలు కిశోర్‌కుమార్, నాగభూషణం, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న విద్యార్థుల సైన్స్ ప్రదర్శన



దోనూర్ పాఠశాలలో సైన్స్ ప్రదర్శనలతో విద్యార్థులు

ధర్మపురి: మండలంలోని దోనూర్ ప్రభుత్వ పాఠశాలలో సోమవారం ఉపాధ్యాయులు విజ్ఞాన ప్రదర్శన చేపట్టారు. బొమ్మలు, కలుషిత వాతావరణం, కలుషిత నీరు, పర్యావరణం, విద్యుత్ ఆదా, వాహనాల వలన కలిగే కలుషిత వాతావరణం తదితర అంశాలపై విద్యార్థుల ప్రదర్శనలు తల్లిదండ్రులు, గ్రామస్తులను అకట్టుకున్నాయి. కార్యక్రమంలో హెచ్‌ఎం స్వప్నప్రియ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కథలాపూర్: మండలంలోని పోతారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం సైన్స్ ఫేర్ ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు 40 రకాల ప్రయోగాలను తయారుచేసి ప్రదర్శించారు. గ్రామస్తులు సైన్స్‌ఫేర్‌ను తిలకించారు. ఉత్తమ ప్రయోగాలు తయారుచేసిన విద్యార్థులను ఉపాధ్యాయులు అభినందించి బహుమతులు అందించారు. కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్ పర్సన్ పులి శిరీషా, హెచ్‌ఎంలు కిషన్‌రావు, శ్రీనివాస్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిధులు కేటాయించాలని కేంద్ర మంత్రి సంజయ్‌కి వినతి



వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

మల్యాల: మండలంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని మల్యాల మండల బీజేపీ నాయకులు సోమవారం కేంద్రం మంత్రి బండి సంజయ్‌కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. మండలంలో హైమాక్స్ లైట్లు, కుల సంఘాల భవనాలు,, ఈజీఎస్ కింద సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు నిధులు కేటాయించాలని కోరారు.నిధులు కేటాయించడంతో పాటు ఈ నెల 7న మండలంలో పర్యటిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గాజుల మల్లేశం, ఓబీసీ జిల్లా మోర్చా ఉపాధ్యక్షుడు వెంకటస్వామి యాదవ్, రవి, నాయకులు పాల్గొన్నారు.

సహకార సంఘాలకు ఇన్‌చార్జీలు

జగిత్యాలఅగ్రికల్చర్: సహకార సంఘాల పదవికాలాన్ని ఆర్నెళ్లపాటు పొడిగించారు. ఇప్పటివరకు ఉన్న అధ్యక్షులు ఆర్నెళ్లపాటు పదవిలో కొనసాగుతారు. అయితే ధర్మపురి నియోజకవర్గంలోని కొన్ని సహకార సంఘాలకు పర్సన్ ఇన్‌చార్జీలను నియమించారు. ధర్మపురి సొసైటీకి కె.నాగసంకీర్త్, గొల్లపల్లి సొసైటీకి ఎ.మల్లేశం, పెగడపల్లి సొసైటీకి సాయికుమార్ గౌడ, తిర్మలాపూర్ సొసైటీకి సీహెచ్.మల్లేశంను నియమిస్తూ జిల్లా సహకార అధికారి సీహెచ్.మనోజ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు.

అగ్నిప్రమాదంలో గుడిసె దగ్ధం

కథలాపూర్: మండలంలోని పోతారం గ్రామానికి చెందిన గొల్లెం హన్మక్క గుడిసె కాలిపోయినట్లు గ్రామస్తులు తెలిపారు. హన్మక్క సోమవారం ఉదయం పని నిమిత్తం బయటకు వెళ్లగా.. విద్యుత్ వైర్లతో మంటలు చెలరేగాయి. ఆమె వచ్చేసరికి గుడిసె పూర్తిగా కాలిపోయింది. సమీపంలో ఉన్న వారు వచ్చి మంటలు ఆర్పివేశారు.

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులో ఇద్దరి అరెస్టు

మల్యాల: కులం పేరుతో దూషించిన ఇద్దరిని అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చినట్లు ఎస్సై నరేష్ కుమార్ తెలిపారు. మండలంలోని కొండగట్టు ప్రాంతానికి చెందిన వనం ఉప్పలయ్య గతనెల 28న చికెన్ సెంటర్‌లో పనిచేస్తున్నాడు. కొండగట్టుకు చెందిన పంజాల మల్లేశం, పంజాల మహేశ్ ఉప్పలయ్యను కులం పేరుతో దూషించి, దాడి చేసి గాయపరిచారు. బాధితుడి ఫిర్యాదు మేరకు మల్లేశం, మహేశ్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేశామని, వారిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపర్చామని ఎస్సై వివరించారు.

మానవ సేవే.. మాధవ సేవ

సారంగాపూర్: దుబ్బరాజన్న జాతర బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు సేవలందించినా అది దుబ్బరాజేశ్వరుడికి చెందుతుందని దుబ్బరాజన్న ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త పొరండ్ల శంకరయ్య అన్నారు. శివ ఓం ట్రస్టు సభ్యులు శివరాత్రి ఉత్సవాల్లో భక్తులకు మూడు రోజుల పాటు ఉచితంగా మజ్జిగ, శుద్ధజలం అందించడంతో వారిని సోమవారం సన్మానించారు. కార్యక్రమంలో శివ ఓం ట్రస్టు చైర్మన్ గర్వందుల రమేష్, సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

జగిత్యాలటౌన్: ఈనెల 10,11,12 తేదీల్లో వేములవాడలో నిర్వహించే రాష్ట్ర సమావేశాలను విజయవంతం చేయాల్సిందిగా దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి ఇరుగురాళ్ల భూమేశ్వర్ అన్నారు. జిల్లా కేంద్రంలో సోమవారం సమావేశాల పోస్టర్ ఆవిష్కరించి మాట్లాడారు. స్వాతంత్ర్యం వచ్చి 76ఏళ్లు గడుస్తున్నా దళితులకు ఆర్థిక స్వాతంత్ర్యం రాలేదన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దళితుల అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మునుగూరి హన్మంతు, జిల్లా సహాయ కార్యదర్శి రామిల్ల రాంబాబు, ఎండీ ముక్రం, శనిగరపు ప్రవీణ్, సిరికొండ చిన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతో సామాజిక స్పృహ అలవర్చుకోవాలి

మల్లాపూర్: క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయని, యువత క్రీడలతో పాటు సామాజిక స్పృహను అలవర్చుకోవాలని పీసీసీ సభ్యుడు కల్వకుంట్ల సుజిత్‌రావు అన్నారు. మండల కేంద్రంలో ఎంపీఎల్ ప్రీమియం క్రికెట్ లీగ్ ముగింపు వేడుకల్లో సోమవారం పాల్గొని విజేతలకు బహుమతులు, ట్రోఫీని ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీఎల్ నిర్వాహకులు, ఫ్రాంచైజీ ఓనర్లు, క్రీడాకారులు పాల్గొన్నారు.

కేంద్రం నిధులతోనే తెలంగాణ అభివృద్ధి



మాట్లాడుతున్న బీజేపీ నాయకులు

పెగడపల్లి: తెలంగాణ అభివృద్ధిని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అడ్డుకుంటున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్ విమర్శలు చేయడం అర్థరహితమని బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి మర్రిపల్లి సత్యం విమర్శించారు. మండల కేంద్రంలో సోమవారం మాట్లాడారు. గ్యారంటీ పథకాలు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందన్నారు. ప్రభుత్వ తప్పిదాలను కప్పి పుచ్చేందుకు కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేయడం సమంజం కాదన్నారు. సమావేశంలో బీజేపీ మండల అధ్యక్షుడు పల్లె మోహన్‌రెడ్డి, నాయకులు గంగుల కొమురెల్లి, సంకిటి రవీందర్‌రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



కథలాపూర్: మండలంలోని దూలూర్- బొమ్మెన గ్రామాల మధ్య దూలూర్ గ్రామశివారులో వాగుపై లో లెవెల్ కల్వర్టు ప్రమాదకరంగా ఉంది. వర్షాకాలంలో వాగులో నీరు పారితే రాకపోకలకు ఇబ్బందిగా ఉందని రెండు గ్రామాల ప్రజలు తెలిపారు. వాగు వద్ద హై లెవెల్ కల్వర్టు నిర్మించాలని ప్రజలు కోరుతున్నారు.

సమస్య పరిష్కారానికి సంప్రదించాల్సిన అధికారి: లక్ష్మీకాంత్
రోడ్డు,భవనాలశాఖ ఏఈ, కథలాపూర్ క్లస్టర్, సెల్ నంబర్: 7702537843

వాట్సాప్ చేయండి..

మీ ప్రాంతంలో ఉన్న సమస్యను, దానికి సంబంధించిన ఫొటోను మాకు వాట్సాప్‌లో షేర్ చేయండి. ఆ సమస్య ఎప్పటి నుంచి ఉందో రాయండి. వాటిని ప్రచురించి సమస్య పరిష్కారానికి ‘సాక్షి’ కృషి చేస్తుంది. పంపిన వారి పేరు, ఫొటో ప్రచురిస్తాం.

మా ఫోన్ నంబర్లు: 9705346639, 9440061630, 9705346643

మిల్లు కార్మికులకు ఇళ్ల మంజూరుకు కృషి



మాట్లాడుతున్న హేమంత్, నాయకులు

రాయికల్: బొంబాయి మిల్లుల్లో పనిచేసిన కార్మికులకు ఇళ్ల మంజూరుకు కృషి చేస్తామని హెచ్‌డీఎఫ్ సంస్థ అధ్యక్షుడు హేమంత్ గోసావి తెలిపారు. సోమవారం పట్టణంలోని మార్కండేయ మందిరంలో మిల్లు కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బొంబాయి మిల్లుల్లో పనిచేసిన కార్మికులకు ఇళ్ల మంజూరు కోసం డిమాండ్ చేస్తామన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు లక్ష్మీకాంతం సభ్యులు, కార్మికులు పాల్గొన్నారు.

కరాటేలో విద్యార్థులకు పతకాలు

కోరుట్ల: పట్టణంలోని ఒకినవా స్కూల్ ఆఫ్ కరాటే స్పోర్ట్స్ అసోసియేషన్ 9 మంది విద్యార్థులు కరాటే పోటీల్లో పాల్గొని 15 పతకాలు సాధించారు. ఒకినవా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ, గోజు ర్యూ కరాటే అసోసియేషన్ ఆధ్వర్యంలో మాజీ స్పీకర్ శ్రీపాదరావు స్మారక రాష్ట్ర ఇన్విటేషనల్ ఓపెన్ కరాటే చాంపియన్ షిప్ పోటీలు ఆదివారం కరీంనగర్‌లో నిర్వహించారు. పోటీల్లో కోరుట్ల విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి 15 పతకాలు సాధించారు. ఈ సందర్భంగా పతకాలు సాధించిన విద్యార్థులను కోచ్ అల్లె రమేశ్, తదితరులు అభినందించారు.

‘ఉద్యోగుల పనివేళల్లో మార్పులు సరికాదు’

కోరుట్ల: రంజాన్‌లో ముస్లిం ఉద్యోగుల పనివేళల్లో వెసులుబాటు, విద్యార్థుల పరీక్షా సమయాల్లో ప్రభుత్వం మార్పులు చేయటం సరికాదని బీజేపీ మాజీ కౌన్సిలర్ పెండెం గణేశ్ అన్నారు. పట్టణంలో సోమవారం మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఒక్క వర్గానికే వెసులుబాటు ఇస్తూ అయ్యప్ప దీక్షలు స్వీకరించిన హిందూ విద్యార్థులను పాఠశాలల్లోకి అనుమతించని విద్యాలయాలపై చర్యలు తీసుకోకపోవటం దారుణమన్నారు. ఓట్ల కోసమే ప్రభుత్వం ఇలాంటి చర్యలు చేట్టటం సరికాదన్నారు.

విద్యార్థులు నైతిక విలువలు పెంచుకోవాలి

వెల్గటూర్ : విద్యార్థులు నైతిక విలువలు పెంపొందించుకోవాలని మోటివేషనల్ స్పీకర్ డా.కొలకాని నరేశ్ అన్నారు. సోమవారం ఎండపల్లి మండలం గుల్లకోట జెడ్పీ హైస్కూల్‌లో నిర్వహించిన బంగారు తల్లి ప్రేరణ కార్యక్రమానికి నరేశ్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు పరీక్షల పట్ల భయాన్ని వీడి ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంఈవో రాంచంద్రం,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

మల్లాపూర్‌లో కంటి వైద్య శిబిరం

మల్లాపూర్: మండల కేంద్రంలోని వాసవీకన్యక పరమేశ్వరి ఆలయం ఆవరణలో లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్యశిబిరం నిర్వహించారు. శిబిరాన్ని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అధ్యక్షుడు తోట రాజారాం, మాజీ చైర్మన్ శివ శ్రీనివాస్ ప్రారంభించారు. వైద్యశిబిరంలో 86 మందికి వైద్యపరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. శస్త్ర చికిత్స కోసం 48 మందిని కరీంనగర్ రేకుర్తి కంటి ఆసుపత్రికి తరలించారు. కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ రీజియన్ మాజీ కార్యదర్శి రుద్ర రాం ప్రసాద్, కార్యదర్శి సుతారి రాజేందర్, కోశాధికారి మార్గం రాజేశ్వర్, లయన్స్ క్లబ్ సభ్యులు, నాయకులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

రెండు రోజులు భగీరథ నీటి సరఫరా నిలిపివేత

మెట్‌పల్లి: పట్టణంలో మిషన్ భగీరథ నీటిని మంగళ, బుధవారాల్లో నిలిపివేస్తున్నట్లు కమిషనర్ మోహన్ సోమవారం తెలిపారు. ఇబ్రహీంపట్నంలోని అమ్మక్కపేట వద్ద భగీరథ ప్రధాన పైపులైన్‌కు ఏర్పడ్డ లీకేజీలకు మరమ్మతులు చేపడుతుండడంతో నీటిని సరఫరా చేయడం లేదని కమిషనర్ పేర్కొన్నారు.

కానిస్టేబుల్‌కు అభినందన

జగిత్యాల రూరల్: జగిత్యాల రూరల్ మండలం హన్మాజీపేట గ్రామానికి చెందిన ట్రాన్స్‌జెండర్ శనిగారపు నిత్య ఇటీవల కానిస్టేబుల్‌గా ఎంపికకాగా సోమవారం ఎస్ఆర్ఎస్‌పి మాజీ చైర్మన్ బొడ్డు లక్ష్మణ్, గ్రామస్తులు సోమవారం ఘనంగా సన్మానించారు.



విద్యార్థుల వీడ్కోలు హంగామా

పెగడపల్లి: మండలంలోని నంచర్ల జెడ్పీ హైస్కూల్లో సోమవారం పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు పార్టీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులు, విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ఉపాధ్యాయులు మాట్లాడుతూ పదిలో వందశాతం ఉత్తీర్ణత సాధించి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు సూచించారు.